ఘనంగా గణతంత్ర వేడుకలు

జంగారెడ్డిగూడెం: దేశ స్వాతంత్య్రం కోసం పోరాడిన త్యాగధనుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా పిలుపునిచ్చారు. జంగారెడ్డిగూడెంలో 74వ గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ స్థానిక కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఎలీజా జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఆటోనగర్‌లో మోటార్ ఫీల్డ్ వర్కర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 45 అడుగుల పోల్‌పై భారీ జాతీయ జెండాను ఎమ్మెల్యే ఎలీజా ఎగురవేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఐసీడీఎస్ రీజనల్ చైర్‌పర్సన్ వందనపు సాయిబాల పద్మ, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు పీపీఎన్ చంద్రరావు, వామిశెట్టి హరిబాబు, ఎంపీపీ కొదమ జ్యోతి పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

డీఎస్పీ సత్యనారాయణ, తహసీల్దార్ స్లీవజోజి, సీఐ బాలసురేష్‌బాబు, ఎస్సై ఎం.సాగర్‌బాబు, మున్సిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. జంగారెడ్డిగూడెం సొసైటీలో సెక్రెటరీ రత్నాజీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో విజేతలకు బహుమతులను అందజేశారు.

● **చింతలపూడి:** దేశ సార్వభౌమత్వాన్ని రక్షించుకోవాలని వక్తలు విజ్ఞప్తి చేశారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వద్ద జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కే ఇబ్రహీం షరీఫ్ పతాకావిష్కరణ చేశారు. డిప్యూటీ తహసీల్దార్ ఎస్‌కే షకీలా, ఎంపీడీఓ మణికుమారి, సీఐ నాగమల్లేశ్వరరావు, ఎస్సై హరికృష్ణ, సొసైటీ సీఈఓ ఎంవీఆర్ఎల్ బాలకృష్ణ, కమిషనర్ ఎస్.రాంబాబు తమ కార్యాలయాల వద్ద జెండా వందనం చేశారు.

● **లింగపాలెం:** తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీఓ ఎస్.ఆశీర్వాదం, ఎస్సై పి.చెన్నారావు తమ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు పతాకావిష్కరణ చేశారు.





వైఎస్సార్‌సీపీ జంగారెడ్డిగూడెం కార్యాలయం వద్ద జెండా వందనం చేసిన ఎమ్మెల్యే ఎలీజా, కేఆర్‌పురం ఐటీడీఏ వద్ద జెండా ఎగురవేస్తున్న డీడీ నాయుడు ➤

● **60 అడుగుల జెండా ప్రదర్శన**

టి.నరసాపురం: స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై కె.సతీష్ కుమార్ జెండా వందనం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి 60 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు.

● **బుట్టాయగూడెం:** కేఆర్‌పురం ఐటీడీఏలో ఇన్‌చార్జి డీడీ నాయుడు జెండా ఎగురవేశారు. ఎస్సై ఎం.జయబాబు, తహసీల్దార్ శారా శాంతి తమ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. సచివాలయ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు.

● **వేలేరుపాడు:** తహసీల్దార్ కె.చల్లన్నదొర, ఎంపీడీఓ పి.వేణుగోపాల్‌రెడ్డి తమ కార్యాలయాల్లో జెండా వందనం చేశారు. ఎంఈఓ కార్యాలయం, హైస్కూల్, పోలీస్ స్టేషన్, విద్యా సంస్థలలో జెండా ఆవిష్కరణ చేశారు. జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మి, ఎంపీపీ కెచ్చెల దేవి, సర్పంచ్ కట్టి ఉదయ్‌కిరణ్, పార్టీ మండల కన్వీనర్ కేసగాని శ్రీనివాస గౌడ్ పాల్గొన్నారు.

● **కొయ్యలగూడెం:** తహసీల్దార్ కార్యాలయం వద్ద జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి మహాత్మా గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ గంజిమాల రామారావు, పీడబ్ల్యూడీ కార్యాలయంలో ఏఈ సీహెచ్ భాస్కరరావు, దిప్పకాయలపాడు ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ సున్నం శాంత కుమారి పతాకావిష్కరణ చేశారు. తహసీల్దార్ నాగమణి, ఎంపీడీఓ కేఆర్ఎస్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● **పోలవరం రూరల్:** ఎంపీడీఓ, తహసీల్దార్, పోలీస్‌స్టేషన్, విద్యా సంస్థల వద్ద వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాసబాబు, ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, తహసీల్దార్ సుమతి, సీఐ కె. విజయబాబు, స్వంచ్‌లు జెండా వందనం చేశారు. వృద్ధాశ్రమంలో ఎమ్మెల్యే బాలరాజు పుట్టిన రోజు సందర్భంగా సర్పంచ్ పాడియం పుష్ప భోజన వసతి ఏర్పాటు చేశారు.

● **ద్వారకాతిరుమల:** మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మోహిని, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ సుందర్‌సింగ్, శ్రీవారి దేవస్థానం వద్ద ఆలయ ఈఈ డీవీ భాస్కర్, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై టి.సుధీర్, కాపు కల్యాణ మండపం వద్ద వైఎస్సార్‌సీపీ నేత, కాపునాడు గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, గ్రంథాలయ అధికారిణి గుర్రం బంగారుపాప, సొసైటీల వద్ద చైర్‌పర్సన్‌లు, పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు పతాకావిష్కరణ చేశారు.

ఎమ్మెల్యే బాలరాజు కోలుకోవాలని పాదయాత్ర

కొయ్యలగూడెం: ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆరోగ్యం పూర్తిగా కోలుకోవాలంటూ స్థానిక గణేష్ సెంటర్లో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ సంకుకొండ ఆధ్వర్యంలో గణపతి ఆలయంలో పూజలు చేశారు. ఎంపీపీ జి.రామారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.సోమరాజు పాల్గొన్నారు. రాజవరం పంచాయతీ గంగవరం నుంచి ఐఎస్ జగన్నాథపురం లక్ష్మీనరసింహస్వామి సన్నిధికి పాదయాత్ర చేశారు.





క్లుప్తంగా

ఎంపీ శ్రీధర్ పరామర్శలు



రంగారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ శ్రీధర్

లింగపాలెం: పుప్పాలవారిగూడెం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఏపూరి సూరిబాబు భార్య చాయదేవి (65) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో గురువారం ఎంపీ కోటగిరి శ్రీధర్, రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు వైస్ చైర్మన్ దయాల నవీన్‌బాబు, మాజీఏఎంసీ చైర్మన్ మేడవరపు అశోక్, లింగపాలెం జెడ్పీటీసీ వడ్లాని హరినాధ్ రాజు, జెడ్పీటీసీ రమేష్, పార్టీ నాయకులు కోటగిరి ధీరాజ్‌కృష్ణ, రఘు, బేతిన మధు, సొంగా సందీప్, పల్లె రాంబాబు, తదితరులు సూరిబాబును పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇటీవల మృతి చెందిన పార్టీ నేత ఏపూరి రంగారావు కుటుంబాన్ని ఎంపీ శ్రీధర్, నాయకులు పరామర్శించారు.

వాలీబాల్ విజేత ధర్మవరం జట్టు



విజేత జట్టుకు మెమెంటో అందిస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం: వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలానికి చెందిన ధర్మవరం విజేతగా నిలిచింది. మూడో రోజు గురువారం సాయంత్రం హోరాహోరీగా సాగిన పో రులో గవరవరం జట్టుమీద ధర్మవరం విజయం సాధించింది. ఈ జట్టుకు వైఎస్సార్‌సీపీ యూత్ నాయకులు నూకల రాము మెమెంటో, రూ.20 వేలను ముఖ్యఅతిథి కొండాముది దిలీప్‌కుమార్‌తో కలిసి అందజేశారు. రన్నర్ జట్టు గవరవరం గ్రామానికి చెందిన వెల్లంకి శ్రీనివాస్‌కు రూ.10 వేలు, మూడో స్థానంలో నిలిచిన కొయ్యలగూడెం జట్టుకు బొమ్మ గణేష్, వేముల కృష్ణ, ఆకులవిజయ్ రూ.5 వేలు ప్రశంసా పత్రం, మెమెంటో అందజేశారు.

అక్షరాభ్యాసాలు



కొయ్యలగూడెంలో చిన్నారుల అక్షరాభ్యాసం

కొయ్యలగూడెం: వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కొయ్యలగూడెం వాసవీ కన్యకా పరమేశ్వరి, మీనాక్షి సుందరేశ్వర స్వామి, త్రిశక్తి పీఠంలో చిన్నారులతో తల్లిదండ్రులు ఓం నమశ్శివాయ సిద్ధం నమః అంటూ అక్షరాలు దిద్దించారు. అర్చకులు మామిళ్లపల్లి సీతారామ ఆధ్వర్యంలో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రాజవరం కన్నాపురంలోనూ అక్షరాభ్యాసాలు చేశారు.

జ్ఞాన సరస్వతీ ఆలయంలో..

జంగారెడ్డిగూడెం రూరల్: జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం అయ్యప్పస్వామి క్షేత్రం ఉపాలయంలో కొలువైన జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు నాగవెంకట శివరామకృష్ణ జ్ఞాన సరస్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు, విద్యార్థులు అమ్మవారిని దర్శించుకున్నారు. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. అయ్యప్ప చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నెక్కలపూడి సూర్యచంద్రరావు, గంగు జగన్మోహనరెడ్డి, తమ్మన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న చక్రవర్తి

టి.నరసాపురం: ఉచిత వైద్య శిబిరాలు పేదలకు మేలని మక్కినవారిగూడెం పీఏసీఎస్ చైర్‌పర్సన్ పిన్నమనేని చక్రవర్తి అన్నారు. మక్కినవారిగూడెం సొసైటీ కార్యాలయం వద్ద గురువారం ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ పి.రామకృష్ణ, సర్పంచ్ మెతుకుమిల్లి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశీస్సులే రక్ష

కొయ్యలగూడెం: దైవ కృప, ప్రజల ఆశీస్సులు తనకు ఎప్పుడు వెన్నంటే ఉంటాయని, వారి రుణం తీర్చుకోవడానికి శ్రమిస్తూనే ఉంటానని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. రాజమండ్రిలోని ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన నేపథ్యంలో అక్కడే గురువారం బాలరాజు 48వ పుట్టిన రోజు వేడుక వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతన తాతారావు, వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలరాజు తన భార్య రాజ్యలక్ష్మితో కలిసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ఎంపీడీఓ కేఆర్ఎస్ కృష్ణ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు మందపాటి రామకృష్ణ, కొండపల్లి శివాజీ, మట్టా సత్తిపండు, తేలే శ్రీను, కొవ్వాసి నారాయణరావు, నాగు పాల్గొన్నారు.

బాలరాజు పుట్టినరోజు వేడుకలు

బుట్టాయగూడెం: ఎమ్మెల్యే బాలరాజు పుట్టిన రోజు వేడుకలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు గిరిజన ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయంలో పూజలు, లూథరన్ చర్చిలో ప్రార్థనలు, మసీదులో నమాజ్ చేశారు. పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, నాయకులు ఆరేటి సత్యనారాయణ, సయ్యద్ బాజీ, ఎంపీపీ కారం శాంతి రమణ తదితరులు పాల్గొన్నారు. దుద్దుకూరులో సింగం పట్టాభి జానకమ్మల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు పంచారు. రాజానగరంలో నిర్వహించిన వేడుకలో కుంజా దుర్గమ్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● **టి.నరసాపురం:** రాజుపోతేపల్లి సచివాలయం వద్ద సర్పంచ్ బొంతు రమాదేవి, నాయకులతో కలిసి కేక్‌ను కట్ చేశారు.



ఆసుపత్రిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన

జంగారెడ్డిగూడెం రూరల్: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం పుట్లగట్లగూడెంలో రెండో రోజు గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు చేకూరిన లబ్ధికి సంబంధించిన బ్రోచర్లను ఆయన అందజేశారు. స్థానికులు డ్రెయినేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రభుత్వం సచివాలయాలకు కేటాయించే నిధులతో మౌలిక సదుపాయల కల్పన, డ్రెయినేజీల నిర్మాణానికి వినియోగిస్తామని చెప్పారు. మన ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నేరవేరిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఎంపీపీ కొదమ జ్యోతి, సర్పంచ్ వామిశెట్టి పావని, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



పుట్లగట్లగూడెంలో 100వ రోజు పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే ఎలీజా

ఫిబ్రవరి 1న ర్యాలీ


చింతలపూడి నియోజకవర్గంలో చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఫిబ్రవరి 1 నాటికి 100 రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఎలీజా పోస్టర్‌ను విడుదల చేశారు. ఫిబ్రవరి 1న జంగారెడ్డిగూడెం నుంచి లింగపాలెం మండలం ధర్మాజీగూడెం వరకు ర్యాలీ, అనంతరం బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

తాండ్ర పాపారాయుడుకు నివాళి

జంగారెడ్డిగూడెం: బొబ్బిలి పులి తాండ్ర పాపారాయుడు వర్ధంతిని గురువారం జంగారెడ్డిగూడెంలో నిర్వహించారు. వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ రాజాన సత్యనారాయణ తాండ్ర పాపారాయుడు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాపారాయుడు పరాక్రమాన్ని కొనియాడారు. ఆంధ్ర వెలమ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను విడుదల చేశారు.



క్రికెట్ విజేత జై బాలయ్య జట్టు



రోటరీ సూపర్ ఎయిడ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలతో రోటరీ క్లబ్ సభ్యులు

జంగారెడ్డిగూడెం: మైదానంలో క్రీడే ముద్దు బెట్టింగ్ వద్దు అనే సామాజిక స్ఫూర్తి సందేశంతో రోటరీ ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ ఎయిట్ క్రికెట్ టోర్నమెంట్ గురువారంతో ముగిసింది. జంగారెడ్డిగూడెం రోటరీ అధ్యక్షుడు దాకారపు కృష్ణ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ త్రిశత జయంతి కళాశాల ప్రాంగణంలో ఈ నెల 21న ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్ గురువారం ఫైనల్ పోటీ జరిగింది. జై బాలయ్య జట్టుకు ప్రథమ బహుమతి రూ.50 వేలు, అజయ్ మిస్సైల్ జట్టుకు ద్వితీయ బహుమతి రూ.30 వేలు, ఫ్రెండ్స్ ఎలెవెన్ జట్టుకు తృతీయ బహుమతి రూ.20 వేలు, జ్ఞాపికలు అతిథులు అందజేశారు. మాన్ ఆఫ్ ద మ్యాచ్, మాన్ ఆఫ్ ద సీరీస్‌లకు చెరో రూ.5 వేలు అందజేశారు. పోటీలను సమర్థవంతంగా నిర్వహించిన మారిశెట్టి ప్రవీణ్, రొంగల దేవీప్రసాద్, బవిరిశెట్టి తిలక్‌లను ప్రముఖులు అభినందించారు. తొలుత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడామైదానంలో జాతీయ జండాను అధ్యక్షుడు దాకారపు కృష్ణ ఆవిష్కరించారు. సంయుక్త కార్యదర్శి కొమ్ముకూరి నాగేశ్వరరావు, బవిరిశెట్టి మురళీకృష్ణ, మహంకాళి రంగప్రసాద్, జవ్వాజి ఉమా వెంకటేష్, దారా శ్రీనివాస్, రోటరీ కార్యదర్శి పూడా రాంగోపాల్ (గోపీ), జెడ్పీటీసీ పొల్నాటి బాబ్జి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు పీపీఎన్ చంద్రరావు, సొసైటీ చైర్మన్ వందనపు వెంకటేశ్వరరావు, ఐసీడీఎస్ రీజనల్ చైర్‌పర్సన్ సాయి బాల పద్మ, రావూరి కృష్ణ, పెనుమర్తి రాంకుమార్, కొప్పాక శ్రీనివాసరావు, బండారు గంగా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

